www.aksharadarbar.com
శుక్రవారం 02, ఆగస్టు 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంపుటి :02 | సంచిక :153 | పేజీలు : 04 | వెల : 05

మేలు కన్నా కీడే అధికం

- తొర్రూరులో విచ్చలవిడిగా డివైడర్ల మధ్య చెట్ల పెంపకం
- కోనో కార్పస్ మొక్కలతో పొంచి ఉన్న ముప్పు
- శ్వాసకోశ, అలర్జీ వ్యాధులు ప్రబలే ప్రమాదం
- తొలగించకుండా మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం

03

జాబ్ క్యాలెండర్ రిలీజ్

- ఉద్యోగార్థులకు కాంగ్రెస్ సర్కార్ గుడ్‌న్యూస్
- ప్రణాళికాబద్ధంగా పోస్టులు భర్తీ చేస్తామని ప్రకటన
- ఉద్యోగాల భర్తీకి షెడ్యూల్ ఖరారు
- అసెంబ్లీ వేదికగా వివరాలు వెల్లడించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- నిరుద్యోగులను మోసం చేసిందని ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతల ఫైర్

02



తెలుగు వర్సిటీకి సురవరం పేరు

- త్వరలోనే రాష్ట్రంలో స్పోర్ట్స్ పాలసీ
- హైదరాబాద్‌లో మరో ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం
- అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి
- పేరు మార్పును స్వాగతించిన కేటీఆర్

04

ఉద్యమంలో ఉపాధ్యాయులది కీలకపాత్ర

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఎల్బీ స్టేడియంలో 30 వేల మంది ఉపాధ్యాయులతో ముఖాముఖి

04



పోలీస్‌పై ఫోకస్

డిపార్ట్‌మెంట్‌లో కలకలం రేపుతున్న ఏసీబీ రైడ్స్

- రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడుతున్న అధికారులు, సిబ్బంది
- ఏసీబీ వలకు చిక్కుతున్న అవినీతి తిమింగలాలు
- వరుస ఘటనలతో అక్రమార్కుల్లో వణుకు
- తాజాగా ఏసీబీకి దొరికిపోయిన పర్వతగిరి ఎస్సై వెంకన్న
- రూ. 40 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన వైనం
- వరంగల్ కమిషనరేట్ పరిధిలో సంచలనం

తెలంగాణలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) దూకుడు మరింత పెంచింది. అవినీతికి పాల్పడుతున్న ప్రభుత్వ అధికారుల భరతం పడుతోంది. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెడుతున్న లంచగొండులను వలపన్ని పట్టుకుంటోంది. ముఖ్యంగా గతంలో ఎన్నడూ లేనంతగా ఇపుడు పోలీస్‌శాఖపై ఏసీబీ ప్రత్యేక దృష్టి సారించింది. రాష్ట్రంలో వరుసగా చోటుచేసుకుంటున్న ఘటనలే ఇందుకు ఉదహరణ. ఇటీవల రెండు నెలల కాలంలోనే పలువురు ఏసీపీ స్థాయి అధికారులతోపాటు సీఐలు, ఎస్సైలు, కానిస్టేబుళ్లు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. సూరారం ఏసీపీ వెంకటేశం, వెల్దండ ఎస్సై రవి, హావేళీ ఘనపూర్ ఎస్సై ఆనంద్, పాల్వంచ టౌన్ ఎస్సై రాము ఏసీబీకి చిక్కిన విషయం తెలిసిందే. తాజాగా వరంగల్ జిల్లా పర్వతగిరి ఎస్సై గుగులోత్ వెంకన్న శుక్రవారం రూ. 40 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికిపోవడం డిపార్ట్‌మెంట్‌లో కలకలం రేపుతోంది. వెంకన్న వ్యవహారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో తీవ్ర చర్చనీయాంశమైంది.

- అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి

02

ఏసీబీ వలలో పర్వతగిరి ఎస్సై వెంకన్న

- రూ. 40 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడిన ఎస్సై, కానిస్టేబుల్
- వరంగల్ కోర్టులో హాజరుపర్చిన అధికారులు

02

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

పోలీస్‌పై ఫోకస్

అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి :

తెలంగాణలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) దూకుడు మరింత పెంచింది. అవినీతికి పాల్పడుతున్న ప్రభుత్వ అధికారుల భరతం పడుతోంది. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెడుతున్న లంచగొండులను వలపన్ని పట్టుకుంటోంది. ముఖ్యంగా గతంలో ఎన్నడూ లేనంతగా ఇపుడు పోలీస్‌శాఖపై ఏసీబీ ప్రత్యేక దృష్టి సారించింది. రాష్ట్రంలో వరుసగా చోటుచేసుకుంటున్న ఘటనలే ఇందుకు ఉదహరణ. ఇటీవల రెండు నెలల కాలంలోనే పలువురు ఏసీపీ స్థాయి అధికారులతోపాటు సీఐలు, ఎస్సైలు, కానిస్టేబుళ్లు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. సూరారం ఏసీపీ వెంకటేశం, వెల్దండ ఎస్సై రవి, హావేలీ ఘనపూర్ ఎస్సై ఆనంద్, పాల్వంచ టౌన్ ఎస్సై రాము ఏసీబీకి చిక్కిన విషయం తెలిసిందే. తాజాగా వరంగల్ జిల్లా పర్వతగిరి ఎస్సై గుగులోత్ వెంకన్న శుక్రవారం రూ. 40 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికిపోవడం డిపార్ట్‌మెంట్‌లో కలకలం రేపుతోంది. వెంకన్న వ్యవహారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో తీవ్ర చర్చనీయాంశ మైంది.

- డిపార్ట్ మెంట్‌లో కలకలం రేపుతున్న ఏసీబీ రైడ్స్
- రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడుతున్న అధికారులు, సిబ్బంది
- ఏసీబీ వలకు చిక్కుతున్న అవినీతి తిమింగలాలు
- వరుస ఘటనలతో అక్రమార్కుల్లో వణుకు
- తాజాగా ఏసీబీకి దొరికిపోయిన పర్వతగిరి ఎస్సై వెంకన్న
- రూ. 40 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన వైనం
- వరంగల్ కమిషనరేట్ పరిధిలో సంచలనం

జూన్ 21న సూరారం ఏసీపీ

రూ.లక్ష లంచం తీసుకుంటూ సూరారం సీఐ వెంకటేశ్ జూన్ 21న ఏసీబీ అధికారులకు చిక్కాడు. కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారంలో ఉంటున్న రత్నాకర్‌సాయిరాజ్ గాజులరామారంలో స్థలం కొనుగోలుపై కొందరు వ్యక్తులతో ఒప్పందం చేసుకున్నాడు. ఈ విషయంలో ఇరువర్గాల మధ్య గొడవలు జరడటంతో సూరారం పోలీసులు రత్నాకర్ సాయిరాజ్‌పై కేసు నమోదు చేశారు. రత్నాకర్‌సాయిరాజ్‌ను సూరారం సీఐ ఆకుల వెంకటేశం, పీడీయాక్డు పెడతామని బెదిరించారు. పీడీ యాక్ట్ పెట్టకుండా ఉండేందుకు, వివాదాస్పద స్థలంలో నిర్మాణాలకు సహకరించేందుకు లంచంగా రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. రత్నాకర్‌సాయిరాజ్ నుంచి రూ. లక్ష తీసుకుంటుండగా సీఐ వెంకటేశాన్ని ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

జూన్ 26న వెల్దండ ఎస్సై రవి..

నాగర్‌కర్నూల్ జిల్లాలోని వెల్లండ పోలీస్‌స్టేషన్‌కు చెందిన ఎస్‌ఐ రవికుమార్ లంచం తీసుకుంటూ జూన్ 26న ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. ఓ కేసులో నిందితుడి నుంచి ఎస్సై లంచం అడిగినట్టుగా సమాచారం అందుకున్న ఏసీబీ అధికారులు ఎస్సైని రెడ్ హ్యాండెడ్‌గా దొరకబట్టారు. కల్వకుర్తికి చెందిన వెంకటేష్ ఇంట్లో జిలెటెన్ స్టిక్స్ పట్టుబడ్డాయి. దీనికి సంబంధించి కేసు నమోదు చేయకుండా ఉండాలంటే రూ.50 వేలు లంచం ఇవ్వాలని వెల్దండ ఎస్సై రవికుమార్ డిమాండ్ చేశాడు. దాంతో వెంకటేశ్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచన మేరకు వెంకటేశ్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి రూ.50 వేలు లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు ఎస్సైని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

జూలై 8న హవేలీ ఘన్ పూర్ ఎస్సై

అక్రమంగా ఇసుకను తరలిస్తూ పట్టుబడిన టిప్పర్‌ను విడుదల చేసేందుకు లంచం తీసుకొని మెదక్ జిల్లా హావేలీ ఘనపూర్ ఎస్‌ఐతో పాటు మధ్యవర్తిగా వ్యవహరించిన ఓ జర్నలిస్టు సోమవారం ఏసీబీకి చిక్కారు. మెదక్‌కు చెందిన పూల గంగాధర్ టిప్పర్ జూన్ 29న ఇసుక తరలిస్తూ పట్టుబడింది. దాన్ని విడిపించేందుకు ఎస్‌ఐ కర్రె ఆనంద్‌గౌడ్ రూ.50 వేలు డిమాండ్ చేయగా.. రూ.20 వేలకు ఒప్పందం కుదిరింది. లంచం ఇవ్వడం ఇష్టం లేని గంగాధర్ జూన్ 28న ఏసీబీని ఆశ్రయించాడు. మహమ్మద్ మస్తాన్ అనే వ్యక్తి ఘనపూర్ పెట్రోల్ బంక్ వద్దకు వచ్చి డబ్బులు తీసుకెళ్లి ఎస్‌ఐకి ఇస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.

జూలై 25న పాల్వంచ టౌన్ ఎస్సై రాము..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ టౌన్ ఎస్‌ఐ బాణాల రాము జూలై 25న ఏసీబీ వలలో చిక్కాడు. ఓ కేసు విషయంలో శ్రావణి అనే మహిళ నుండి రూ. 20 వేలు లంచం డిమాండ్ చేశాడు. కేసు వాదిస్తున్న లాయర్ లక్ష్మారెడ్డి ఏసీబీకి ఫిర్యాదు చేయడంతో అధికారులు రంగంలోకి దిగారు. తన ఇంటి వద్ద రూ. 20 వేలు లంచం తీసుకుంటుండగా ఎస్సై బాణాల రామును రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. తాజాగా బెల్లం వ్యాపారికే స్టేషన్ బెయిల్ ఇచ్చే విషయంలో 70000 లంచం డిమాండ్ చేసి రోడ్ నలభై వేలు తీసుకుంటూ పర్వతగిరి ఎస్సై వెంకన్న కానిస్టేబుల్ సాధారణంగా ఏసీ వ్యాధికారులకు అడ్డంగా దొరికిపోవడం ఉమ్మడి వరంగల్ జిల్లాలో సంచలనం కలిగించింది

రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడిన ఎస్సై, కానిస్టేబుల్

ఏసీబీ వలలో పర్వతగిరి ఎస్సై

- రూ. 40 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడిన ఎస్సై, కానిస్టేబుల్
- వరంగల్ కోర్టులో హాజరుపర్చిన అధికారులు

వరంగల్ , అక్షరదర్బార్ : వరంగల్ జిల్లా పర్వతగిరి ఎస్సై గుగులోతు వెంకన్న శుక్రవారం అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడ్డారు. మామునూర్ సబ్ డివిజన్ పరిధిలో బెల్లం వ్యాపారుల ద్వారా మధ్యవర్తి నుండి రూ. 40 వేలు తీసుకుంటుండగా డ్రైవర్ సదానందంతోపాటు ఎస్సైని స్టేషన్లోనే ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. గురువారం పోలీసులు దాడులు చేస్తున్న క్రమంలో గుడుంబా రవాణా చేస్తున్న ఓ వ్యక్తి వాహనాన్ని వదిలి పారిపోయారు. అయితే ఎలాంటి కేసులు నమోదు కావొద్దంటే లంచం ఇవ్వాల్సిందేనని బెల్లం వ్యాపారి నుంచి డబ్బులు డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. ఈ విషయమై అదే స్టేషన్ లో డ్రైవర్ గా పనిచేస్తున్న సదానందం అనే కానిస్టేబుల్ ద్వారా మంతనాలు జరిపారు. ఈ క్రమంలో డబ్బులు ఇస్తుండగా ఏసీబీ డీఎస్పీ సాంబయ్య బృందం పట్టుకున్నారు. అయితే అంతకు ముందే వేరే వ్యక్తికి ఫోన్ పే ద్వారా రూ. 20వేల రూపాయలు ట్రాన్సాక్షన్ జరిగినట్లు ఏసీబీ అధికారులు నిర్ధారణకు వచ్చారు. ఎస్సై వెంకన్నను వరంగల్ కోర్టులో హాజరుపరిచివట్లు, కేసును దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీబీ డీఎస్పీ సాంబయ్య వెల్లడించారు.

జాబ్ క్యాలెండర్ రిలీజ్

ఉద్యోగార్థులకు కాంగ్రెస్ సర్కార్ గుడ్‌న్యూస్

- ప్రణాళికాబద్ధంగా పోస్టులు భర్తీ చేస్తామని ప్రకటన
- ఉద్యోగాల భర్తీకి షెడ్యూల్ ఖరారు
- అసెంబ్లీ వేదికగా వివరాలు వెల్లడించిన డిప్యూటీ సీఎం భట్టి
- నిరుద్యోగులను మోసం చేసిందని ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతల ఫైర్

అక్షరదర్బార్, హైదరాబాద్: తెలంగాణలో ఉద్యోగార్థులకు కాంగ్రెస్ సర్కార్ గుడ్‌న్యూస్ చెప్పింది. ఇక నుంచి ప్రణాళికాబద్ధంగా ఉద్యోగ నియామకాలను భర్తీ చేస్తామని స్పష్టం చేసింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు శుక్రవారం అసెంబ్లీ వేదికగా జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుమతితో.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ జాబ్ క్యాలెండర్ విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొత్తం పోస్టుల భర్తీకి సంబంధించిన తేదీలను ప్రకటించారు. నోటిఫికేషన్ల జాప్యం, తరచూ వాయిదాలు ఇబ్బందికరంగా మారాయని భట్టి చెప్పారు. గతంలో రెండుసార్లు గ్రూప్-1 పరీక్ష రద్దు అయిందని, అధికారంలోకి రాగానే పరిస్థితి చక్కదిద్దే ప్రయత్నాలు మొదలుపెట్టామన్నారు. టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశామని, వివిధ పరీక్షలకు కొత్త నోటిఫికేషన్లు ఇచ్చామని చెప్పారు. అలాగే అభ్యర్థుల కోరిక మేరకు గ్రూప్-2 వాయిదా వేశామని భట్టి తెలిపారు. జాబ్ క్యాలెండర్‌ను గురువారం జరిగిన కేబినెట్ మీటింగ్‌లో ఆమోదించామని, జాబ్ క్యాలెండర్ 2024-25ను సభ్యులందరికీ అందించామని చెప్పారు. అక్టోబర్‌లో ట్రాన్స్‌కో, డిస్కమ్‌ల ఇంజినీరింగ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్, అలాగే ఏఈఈ పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ ఇస్తామన్నారు. నవంబర్‌లో టెట్ నోటిఫికేషన్, అక్టోబర్‌లో మరో గ్రూప్-1 నోటిఫికేషన్, వచ్చే ఏడాది ఫిబ్రవరిలో గ్రూప్-1 ప్రిలిమ్స్ ఉంటాయని భట్టి తెలిపారు.

అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్ ను ప్రకటిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి, నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

బీఆర్ఎస్ నిరసన

జాబ్ క్యాలెండర్‌పై చర్చకు బీఆర్ఎస్ పట్టుబట్టింది. ప్రభుత్వం విడుదల చేసిన క్యాలెండర్‌లో పోస్టుల సంఖ్యను తెలపలేదని ఆపార్టీ ఎమ్మెల్యేలు నిరసనకు దిగారు. గన్‌పార్క్ లోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసనకు దిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌లో ఉద్యోగాల సంఖ్య ప్రకటించకుండా నిరుద్యోగులను మోసం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక
వరంగల్
శుక్రవారం
02.08.2024

మేలు కన్నా కీడే అధికం

- కోనో కార్పస్ మొక్కలతో పొంచి ఉన్న ముప్పు
- శ్వాసకోశ, అలర్జీ వ్యాధులు ప్రభలే ప్రమాదం
- తొలగించకుండా మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం
- వెంటనే తొలగించి వేరే మొక్కలు నాటాలని ప్రజల విన్నపం

తొర్రూర్ లో విచ్చలవిడిగా డివైడర్ మధ్య చెట్ల పెంపకం

తొర్రూర్ పట్టణంలో డివైడర్ మధ్య ఏపుగా పెరిగిన కోనో కార్పస్ చెట్లు

అక్షర దర్బార్, తొర్రూరు : అందంగా ఆకర్షణీయంగా కనిపించే ఈ మొక్క పేరు కోనో కార్పస్. ఈ మధ్యకాలంలో రోడ్డు డివైడర్ మధ్యలో ఎక్కువగా పెంచుతున్న ఈ మొక్క ఎండిపోవడం అనేది ఉండదు. ఈ మొక్క నాటిన రోజు నుండి ఒక దశ వరకు ఎదుగుతూనే ఉంటుంది. ఇలాంటి మొక్కలను ఇంటి ముందు, పెరట్లో పెంచుకుంటే ఎంతో బాగుంటుందని అనుకున్న వారే ఎక్కువ. ఈ మొక్క చూడడానికి ఎంత అందంగా కనిపిస్తుందో.. మనుషులకు కూడా అంతకంటే ఎక్కువ కీడు చేస్తుందని ప్రచారం ఎక్కువగా ఉంది. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని పాలకేంద్రం నుండి దుబ్బతండా వరకు, అన్నారం రోడ్డు నుండి నితిన్ ఫౌండేషన్ వరకు తొర్రూరు మున్సిపాలిటీ సహకారంతో డివైడర్ మధ్యలో ఏర్పాటు చేసిన కోనో కార్పస్ మొక్కలతో ప్రజలకు శ్వాసకోశ సమస్యలు తెచ్చే ప్రమాదముందన్న చర్చ జోరుగా వినిపిస్తుంది. కనీసం ఈ చెట్లపై పక్షులు కూడా వాలడం లేదని వాహనదారులు, ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ఈ మొక్కల ద్వారా వచ్చే గాలిని పీల్చడం ద్వారా శ్వాసకోశ, అస్తమా, అలర్జీ సమస్యలు వస్తాయని ప్రజలు బెంబేలెత్తుతున్నారు. గత ప్రభుత్వం పచ్చని చెట్టు..ప్రగతికి మెట్టు అనే నినాదాన్ని నిజం చేసినప్పటికీ డివైడర్ పొడవునా ఈ మొక్కలనే నాటడం ద్వారా వ్యాపారస్తులు, వినియోగదారులు, వాహనదారులు, ప్రయాణికులు ఈ చెట్లను చూసి జంకుతున్నారు. ఈ మొక్కల ద్వారా ప్రజలకు ప్రమాదం పొంచి ఉందని పలుమార్లు పలు పత్రికల్లో ప్రచురించినప్పటికీ మున్సిపల్ అధికారులు స్పందించకపోవడంతో పట్టణ ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి డివైడర్ మధ్యలో ఏర్పాటు చేసిన మొక్కలను తొలగించి వాటి స్థానంలో వేరే మొక్కలను నాటాలని కోరుతున్నారు.

అసెంబ్లీ ఎదుట నిరసన తెలుపుతున్న మాజీ సర్పంచులు

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

అసెంబ్లీ ఎదుట సర్పంచుల నిరసన

అక్షర దర్బార్, పరకాల : పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని కోరుతూ శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సర్పంచ్ లు సచివాలయం ముందు నిరసనకు దిగారు. నిరసన కార్యక్రమంలో నడికూడ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు తిప్పర్తి సాంబరెడ్డి ఆధ్వర్యంలో సర్పంచులు ఊర రవీందర్రావు, పాలకుర్తి సదానందం, రావుల సరిత రాజిరెడ్డి, బొట్ల సంధ్య రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సర్పంచులను తీవ్రవాదుల్లాగా అరెస్టు చేయడం సరికాదని, ఐదేళ్లుగా గ్రామాల అభివృద్ధికి అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టామని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని చెప్పుకోవడం తప్ప 8 నెలలు గడుస్తున్నా బిల్లులు విడుదల చేయక మా గోడు చెప్పుకుందాం అన్న వినే ధైర్యం కూడా లేని ప్రభుత్వమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

పరామర్శ..

అక్షర దర్బార్, దుగ్గొండి: మండలంలోని తొగర్రాయి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నల్ల సారయ్య మామ చిలువేరు సాంబయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. కాగా, మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించి, రూ.6వేలు ఆర్థిక సహాయం, 50 కిలోల బియ్యం అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

ఆర్థిక సాయం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

మల్హర్ కార్యవర్గ సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ మోహన్ రావు

అక్షర దర్బార్, మల్హర్ : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు పని చేయాలని అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్ రావు అన్నారు. శుక్రవారం తాడిచర్లలో బీజేపీ మండల అధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్ అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్ రావు మాట్లాడుతూ.. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. అలాగే నూతన కమిటీ నియామకాలు, ప్రజాసమస్యలపై దృష్టి సారించి బలమైన ప్రతి పక్ష పార్టీగా ప్రజల తరపున పోరాడాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి సభావట్ నాగరాజు నాయక్, అధికార ప్రతినిధి చొప్పరి రాజు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షేక్ నిషాన్ పాష, నాయకులు గాదనవేన రాజయ్య, గాదనవేన గణేష్, అక్కల రమేష్, కంబాల శ్రీకాంత్, తూండ్ల రాజయ్య, చేరాలు, బుట్టి రాజు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మోహన్ రావు

5 నుంచి స్వచ్ఛదనం-పచ్చదనం

అక్షర దర్బార్, పరకాల : పరకాల మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ పాలకవర్గ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ నెల 5 నుండి 9 వరకు జరిగే స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంపై మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు తమ ఇంటిని వార్డ్ పరిధిని శుభ్రంగా ఉండేలా చూడాలని తగు సూచనలు ఇచ్చారు. వర్షాకాలం నేపథ్యంలో మున్సిపల్ సిబ్బందికి స్వెట్టర్స్ పంపిణి చేశారు. అనంతరం గ్రేటర్ వరంగల్ నుండి పరకాలకి బదిలీపై వచ్చిన మున్సిపల్ అధికారులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.

సిబ్బందికి స్వెట్టర్లు అందజస్తున్న చైర్ పర్సన్

వర్గీకరణను స్వాగతించిన రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ

అక్షర దర్బార్, పరకాల : ఎస్సీ వర్గీకరణను స్వాగతించిన సీఎం రేవంత్ రెడ్డికి మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనత రామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం పరకాల పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ హా జరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, స్వీట్స్ పంపిణీ చేశా రు. ఎందరో మాదిగల బలిదానాలు, ఇన్ని సంవత్సరాల ఉద్యమాల ఫలితంగా వర్గీకరణ సాధ్యమైందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఈర్ల చిన్ని, కౌన్సిలర్స్ ఎకు రాజు, మడికొండ సంపత్ , పసుల రమేష్ , కాంగ్రెస్ నాయకులు చెరుపెల్లి మొగిలి, బొచ్చు మోహన్, ఎకు సారయ్య, గోవింద రవీందర్, లక్కం వసంత, పసుల విజయ, కోమల బొచ్చు జెమిని, గొట్టే రమేష్, గోవింద సురేష్, ఏకు రవికుమార్, మడికొండ చెంగల్ రావు, ఒంటేరు రవికుమార్, బొచ్చు జితేందర్, బొబ్బిలి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

తపాలా స్కీములను సద్వినియోగం చేసుకోవాలి

నర్సంపేట సబ్ డివిజనల్ ఇన్ స్పెక్టర్ సుచేందర్

అక్షర దర్బార్, కేసముద్రం : తపాల శాఖ ద్వారా అందించే వివిధ రకాల స్కీములను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట సబ్ డివిజనల్ ఇన్ స్పెక్టర్ వి.సుచేందర్ కోరారు. శుక్రవారం మండలంలోని కాట్రపల్లి గ్రామంలో పోస్ట్ మాస్టర్ చంద్రశేఖర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాంకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలకు,చిన్న పిల్లలకు, రైతులకు,అన్ని వర్గాల పౌరులకు తపాల శాఖ ద్వారా అందించబడే వివిధ పథకాలపై అవగాహన కల్పించారు. తక్కువ మొత్తంలో కూడిన జీవిత బీమా పాలసీలను తీసుకొని తమ కుటుంబాలకు భరోసా కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దస్రు నాయక్, హెచ్ఎం వీరభద్రయ్య, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, ఏకాంబరం, రవీందర్, పోస్టుమాస్టర్లు శ్రీనివాస్ రెడ్డి, చందా గోపి, పింగిలి మల్లయ్య, కోతి వెంకటరమణ, మాధవి, శ్రీనివాసచార్యులు, రజిత, సుధాకర్, సుమన్, బాలు, పవన్, రవికుమార్, జనార్దన్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సుచేందర్

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

ఉద్యమంలో ఉపాధ్యాయులది కీలకపాత్ర

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఎల్బీ స్టేడియంలో 30 వేల మంది ఉపాధ్యాయులతో ముఖాముఖి

హైదరాబాద్, అక్షరదర్బార్: తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ భవిష్యత్ ఎక్కడుందని ఈ క్షణం తనను అడిగితే వేలాది మంది ఉపాధ్యాయుల రూపంలో ఎల్బీ స్టేడియంలో ఉందని చెబుతానని ఉద్ఘాటించారు. ఎల్బీ స్టేడియంలో శుక్రవారం పదోన్నతులు పొందిన 30 వేల మంది ఉపాధ్యాయులతో సీఎం రేవంత్ ముఖాముఖి నిర్వహించారు. అన్ని జిల్లాల నుంచి పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. 30వేల ప్రభుత్వ పాఠశాలల్లో 26లక్షల మంది విద్యార్థులు ఉన్నారని... తల్లిదండ్రులు వారి భవిష్యత్‌ను ఉపాధ్యాయుల చేతుల్లో పెట్టారని వివరించారు. రాష్ట్రం వస్తే విద్యా విధానం బాగుపడుతుందనుకున్నాం.. ఉపాధ్యాయుల గౌరవం పెరుగుతుందనుకున్నామని చెప్పారు. కోదండరాం, హరగోపాల్, చుక్కా రామయ్య లాంటి వాళ్లకు గొప్ప గౌరవం దక్కుతుందని అనుకున్నామని కానీ తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఏం జరిగిందో చూశామని అన్నారు. గత పాలకులు ఉపాధ్యాయులను ఏ విధంగా అవమానించారో చూశామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

బడ్జెట్ లో 7.3 శాతం కేటాయించాం..

తెలంగాణ బడ్జెట్‌లో విద్యకు 10 శాతం కేటాయించాలని భావించాం. కానీ హామీల అమలు దృష్ట్యా 7.3శాతం అంటే రూ.21వేల కోట్లకు పైగా కేటాయించాం. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న 30వేల పాఠశాలల్లో.. 26లక్షల విద్యార్థులు చదువుకుంటున్నారు..10వేల ప్రైవేట్ పాఠశాలల్లో.. 33 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు.ప్రైవేట్ పాఠశాలల్లో మీకంటే గొప్ప టీచర్లున్నారా? మౌలిక సదుపాయాలు లేకపోవడమే ఇందుకు కారణం కావచ్చు. తెలంగాణలో ఉద్యోగుల పరిస్థితి ఉమ్మడి రాష్ట్రంలో కంటే దారుణంగా ఉంది.. ఇది కఠోర నిజం. టీచర్లు తేనెతుట్టె లాంటి వాళ్లు.. హాని చేయాలని చూస్తే తీనెటీగల్లా ఎదురుదాడికి దిగుతారు. ప్రభుత్వంపై ఉద్యోగులకు నమ్మకం కలిగించేందుకు ప్రతీ నెలా 1వ తేదీనే జీతాలు అందించేలా చర్యలు తీసుకున్నాం. పదిహేనేళ్లుగా పెండింగ్‌లో ఉన్న టీచర్ల ప్రమోషన్ల అంశాన్ని పరిష్కరించాం. మీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పడానికే ఈ సమావేశం ఏర్పాటు చేశాం'' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.

మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

పారిశుధ్య పనులు చేపడుతున్న పంచాయతీ సిబ్బంది

తాడిచెర్లలో పారిశుధ్య పనులు

అక్షర దర్బార్, మల్హర్ : తాడిచెర్ల మండల కేంద్రంలోని పలు వార్డుల్లో మండల స్పెషల్ అధికారి ఆర్.అవినాష్ ఆదేశాల మేరకు శుక్రవారం పారిశుధ్య నిర్వహణ పనులను చేపట్టినట్లుగా పంచాయతీ కార్యదర్శి చెలకల రాజు యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ.. మేజర్ గ్రామపంచాయతీలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మురికి కాల్వల్లో చెత్తచెదారం తొలగించి, ఈగలు, దోమలు వృద్ధి చెందకుండా బ్లీచింగ్ పౌడర్ వేయించడం జరిగిందన్నారు. అలాగే ప్రజలకు అసౌకర్యం కల్పించే అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలను పంచాయతీ దృష్టికి తీసుకువస్తే వెంటనే చర్యలు చేపడతామన్నారు.

బీజేవైఎం తొర్రూరు అర్బన్ అధ్యక్షుడిగా శీలం శ్రీనాథ్

అక్షర దర్బార్,తొర్రూరు : బీజేవైఎం తొర్రూరు అర్బన్ అధ్యక్షుడిగా తొర్రూరు పట్టణ కేంద్రానికి చెందిన శీలం

శ్రీనాథ్ ను నియమించినట్లు బీజేవైఎం మానుకోట జిల్లా అధ్యక్షుడు సిరికొండ సంపత్ తెలిపారు. శుక్రవారం తొర్రూరులోని స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీజేపీ పటిష్టత కోసం కృషి చేయాలని కోరారు. తొర్రూరు పట్టణానికి చెందిన శీలం శ్రీనాథ్ 2012 నుండి ఏబీవీపి కార్యకర్తగా, గతంలో ఏబీవీపి కళాశాల ప్రెసిడెంట్ గా, పట్టణ కార్యవర్గ సభ్యుడిగా పనిచేసి అనేక విద్యార్థి ఉద్యమాల్లో భాగస్వాములు అయ్యారు. ఈ సందర్భంగా శీలం శ్రీనాథ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలను అప్పగించిన బీజేపీ మానుకోట జిల్లా అధ్యక్షుడు వై.వీ.రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగా రాంమోహన్ రెడ్డి, బీజేవైఎం మానుకోట జిల్లా అధ్యక్షుడు సిరికొండ సంపత్, పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా కార్యదర్శి కొలుపుల శంకర్, తొర్రూరు అధ్యక్షుడు పల్లె కుమార్ కు ధన్యవాదాలు తెలిపారు.

గ్రీన్ ఫీల్డ్ భూ నిర్వాసిత రైతులు అరెస్ట్..

అక్షర దర్బార్, పరకాల : ఉమ్మడి వరంగల్ జిల్లా దామెర, పరకాల, ఆత్మకూరు, గీసుకొండ తదితర మండలాల గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతులు శుక్రవారం సెక్రటేరియట్లో శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తుండగా వారిని అరెస్టు చేసి హైదరాబాద్ కార్ఖానా పోలీస్ స్టేషన్ క తరలించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ తమ వ్యవసాయ భూములను గ్రీన్ ఫీల్డ్ హైవేకు ఇవ్వబోమని తమ ప్రాణాలు పోయినా భూమిని రక్షించుకునేందుకు సిద్ధమని అన్నారు. కార్యక్రమంలో రైతులు బూర్గుల రామచందర్, లక్కం వేణు, బొల్లు రాజరెడ్డి, జనార్ధన్, సతీష్, సంధ్య, రాజు, స్వప్న, స్వరూప, మొగిలి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడి

గుడుంబా పానకాన్ని ధ్వంసం చేస్తున్న పోలీసులు

అక్షర దర్బార్, రేగొండ: గుడుంబా నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని గుడుంబా తయారీ, క్రయవిక్రయాలు చేస్తే శిక్ష తప్పదని రేగొండ ఎస్సై ఎన్. రవికుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని రామన్నగూడెం తండాలో గుడుంబా స్థావరాలపై దాడులు చేపట్టి 10 లీటర్ల గుడుంబా, 100 లీటర్ల బెల్లం పానకాన్ని స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశారు. గుడుంబా తయారీలో ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై. రవికుమార్ తెలిపారు. గ్రామాల్లో నిషేధిత గుడుంబా, గంజాయికి సంబంధించిన సమాచారం తెలిస్తే పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం తెలిపిన వారి వివరాలు ముఖ్యంగా ఉంచుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అధికారులు

తొగర్రాయిలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు..

అక్షర దర్బార్, దుగ్గొండి : మండలంలోని తొగర్రాయి అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డిప్యూటీ డీఎంహెచ్ వో ప్రకాశ్ హాజరై మాట్లాడారు. తల్లి పిల్లల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అంతరాలను తొలగించి తల్లిపాల ప్రాముఖ్యతను చాటుదాం' కార్యక్రమం ద్వారా తల్లిపాల ప్రాముఖ్యతను గర్భిణీలకు, బాలింతలకు, కుటుంబ సభ్యులకు, కిశోర బాలికలకు తెలియజేస్తూ అవగాహన కల్పించాలని ఆయన సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ దుర్గారాణి, మనోజ, సంధ్య, సునీత, అంగన్వాడీ టీచర్ చల్లా అరుణ, హెచ్ఎం మల్లయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు

తెలుగు వర్సిటీకి సురవరం పేరు

- త్వరలోనే రాష్ట్రంలో స్పోర్ట్స్ పాలసీ
- హైదరాబాదులో మరో ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం
- అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి
- పేరు మార్పును స్వాగతించిన కేటీఆర్

హైదరాబాద్, అక్షరదర్బార్ : హైదరాబాద్‌లోని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పేరును మార్చేందుకు అభ్యంతరం లేదని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. సురవరం ప్రతాప్‌రెడ్డి పేరు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రాష్ట్ర విముక్తి పోరాటంలో సురవరం చాలా కీలకంగా వ్యవహరించారని, వారి రచనలు, గోల్కొండ పత్రిక, సాయుధ పోరాటంలో పెద్దన్న పాత్ర పోషించారని అన్నారు. అందరూ అంగీకరిస్తే ఆయన పేరు పెడతామని అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీకి సురవరం పేరు పెడితే తాము మద్దతు ఇస్తామని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో మహానుభావులను రాజకీయాలకు అతీతంగా గౌరవించుకునే సంస్కృతి ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొనసాగించాలని సూచించారు. దీనికి తాము సహకరిస్తామని స్పష్టంచేశారు.

క్రీడాకారులకు తోడ్పాటు..

టీమ్ ఇండియా క్రికెటర్ హమ్మద్ సిరాజ్‌కు విద్యార్హత లేకపోయినా గ్రూప్-1 ఉద్యోగం ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. క్రీడాకారులకు తోడ్పాటు అందిస్తున్నామనడానికి ఇదే నిదర్శనమన్నారు. నిఖత్ జరీన్‌కు కూడా గ్రూప్-1 ఉద్యోగం ఇస్తున్నామని గుర్తు చేశారు. త్వరలో రాష్ట్రంలో స్పోర్ట్స్ పాలసీ తీసుకువస్తామని చెప్పారు. అలాగే హైదరాబాద్‌లో మరో ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం నిర్మించనున్నట్టు తెలిపారు. బీసీసీఐతో ప్రాథమిక చర్చలు పూర్తయ్యాయని, నిన్న స్కిల్స్ వర్సిటీకి శంకుస్థాపన చేసిన బేగరికంచెలోనే దీన్ని నిర్మించేందుకు స్థలం ఇస్తామన్నారు. అద్భుతమైన స్టేడియం ఏర్పాటు చేయాలని కోరామని తెలిపారు. యూసుఫ్‌గూడ్, గచ్చిబౌలి, సరూర్‌నగర్, ఎల్బీ స్టేడియాల్లో క్రీడలు తగ్గి, రాజకీయ కార్యక్రమాలు పెరిగాయని వ్యాఖ్యానించారు.

రాజుకు తెలంగాణ ఫొటోగ్రఫీ అకాడమీ పురస్కారం

అక్షర దర్బార్, మహాదేవపూర్: మండల కేంద్రానికి చెందిన చిన్మయి ఫొటో స్టూడియో ఫొటోగ్రాఫర్ పంతకాని రాజు తెలంగాణ ఫొటోగ్రఫీ అకాడమీ పురస్కారానికి ఎంపికయ్యారు. ఒరిస్సా గిరిజన తెగ బోండా మహిళల జీవన సంస్కృతి సాంప్రదాయాలపై తీసిన ఛాయాచిత్రానికి అవార్డు లభించింది. ఈ పురస్కారాన్ని ఆగస్టు 19న అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవం రోజున అందజేయనున్నారు. కాగా, తనను ఎంపిక చేసి ప్రోత్సహించిన తెలంగాణ ఫొటోగ్రఫీ అకాడమీ అధ్యక్షులు రావులపల్లి సునీత, ఉపాధ్యక్షుడు సంపత్ కుమార్, కార్యదర్శి వెంకటరమణకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.